

# మహా మానవవాది ఎమ్.ఎన్.రాయ్

## - నరిసెట్టి ఇన్నయ్య



(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

-6-

## లెనిన్ ను సవరించటంతో ఎమ్.ఎన్. రాయ్ కు పెద్ద గుర్తింపు

ఎమ్. ఎన్. రాయ్ జీవితంలో లెనిన్ తో కలవటం గొప్ప విశేషం అయితే, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ద్వితీయ ప్రపంచ మహాసభలో పాల్గొని ప్రసంగించటం మరొక వినూత్న పరిణామం. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులను కలుసుకోవటం అగ్ర నాయకుల సరసన నిలబడి ప్రసంగించటం రాయ్ జీవితానికి వన్నె తెచ్చిపెట్టింది.




లెనిన్

1920 వేసవి కాలంలో ద్వితీయ ప్రపంచ కమ్యూనిస్టు అంతర్జాతీయ మహాసభ జరిగింది. అనేక ఇబ్బందులతో ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. అయితే ఆనాడు సోవియట్ యూనియన్ కు రావాలంటేనే ఎన్నో ఆంక్షలు అధిగమించి రహస్యంగా పయనించవలసి వచ్చేది. కేవలం టాలిన్ ఓడరేవు నుండి మాత్రమే రావటానికి వీలయ్యేది. కొత్తగా ఏర్పడిన కమ్యూనిస్టు రాజ్యానికి వ్యతిరేకత బాగా వుండేది. 218 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొనగలిగారు. ఆసియా దేశాల నుండి 30 మంది మాత్రమే రాగలిగారు. ఎమ్.ఎన్.రాయ్ మెక్సికో ప్రతినిధిగా, అవనీ ముఖర్జీ భారత ప్రతినిధిగా పాల్గొనగా, ఎవిలిన్ ట్రెంట్ ప్రత్యేక ప్రతినిధిగా వున్నది. ప్రతినిధులకు రష్యాను తిప్పి చూపెట్టటం, వారిపట్ల సాన్నిహిత్యంగా మెలగడం. ఆహారాన్ని సమకూర్చటం సమావేశ విశేషాల్లో పేర్కొనదగినవి. కొందరు ప్రతినిధులు ఆహార పదార్థాలను కూడా తమ వెంట తెచ్చుకోవలసి వుంటుంది. అప్పట్లో రష్యాలో సమృద్ధిగా తిండి లభించకపోవటం కష్టాల నుండి తేరుకోకపోవటం గమనార్హమైన విషయం. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా ఈ ప్రపంచ మహాసభ అనుకున్నదానికంటే వారం రోజులు ఆలస్యంగా పెట్రోగ్రాడ్ లో వారం రోజులు ఆలస్యంగా ప్రారంభమైంది.




జినోవివ్

ముందుగా నగరంలో ప్రతినిధులు, పెట్రోగ్రాడ్ కార్మికులు ఊరేగింపు జరిపిన తర్వాత లెనిన్ వారిని ఉద్దేశించి ఉత్తేజపూరిత ప్రసంగం చేశారు. పెట్రోగ్రాడ్ ప్రారంభ సమావేశానంతరం వేదిక మాస్కోకు మారింది. 1920 జూలై 23న రెండవ ప్రపంచ కాంగ్రెస్ సభ మొదలైంది. కొమింటర్న్ అధ్యక్షుడు గ్రిగోరై జినోవివ్ ప్రసంగంతో సభ మొదలైంది. తరువాత ఎమ్.ఎన్.రాయ్ పది నిమిషాలపాటు ఇంగ్లీషులో ప్రసంగించారు. అయితే ప్రతినిధులలో చాలామంది ఇంగ్లీషు రానివారే గనక, రాయ్ ప్రసంగానికి జినోవివ్ తప్పట్లు కొట్టినప్పుడు మిగిలిన వారు కూడా హర్షధ్వానాలు చేశారు. ఆ సభలలోనే వలసవాద సిద్ధాంతానికి


లియోన్ – ట్రాట్ స్కి


లెనిన్ చెప్పిన విషయాలను ఆమోదించకుండా మార్గాంతరాలు సూచిస్తూ ఎమ్.ఎన్.రాయ్ చెప్పటంతో అతడికి పెద్ద గుర్తింపు వచ్చింది. ఇంకా విశేషం ఏమంటే లెనిన్ తానే సర్వజ్ఞుడనని అనుకోకుండా రాయ్ చెప్పిన సిద్ధాంతాన్ని సభ స్వీకరించాలని తన సిద్ధాంతంతోపాటు అది కూడా ఆమోదించాలని కోరడంతో రాయ్ కు విశేష ప్రాధాన్యత లభించింది. వలస రాజ్యాలలో జాతీయ వాదాలు విప్లవాత్మకం కాదని వాటిలో కమ్యూనిజం తీసుకు రావటానికి చాలా కృషి జరగాలని రాయ్ వాదించాడు. వలస దేశాల గురించి లెనిన్ కు బాగా అవగాహన లేనందున అతడు రాయ్ ప్రతిపాదనను సుహృద్భావంతో స్వీకరించాడు. రాయ్ మెక్సికో ప్రతినిధిగా వున్నప్పటికీ అతని తొలి అనుభవమంతా ఇండియాను దృష్టిలో పెట్టుకుని, గ్రామీణ వాతావరణాన్ని ప్రాతిపదికగా తీసుకుని చెప్పినందున అది స్వీకరించవలసి వచ్చింది.


స్టాలిన్

ఈ ప్రపంచ కొమింటర్న్ లో పూర్తి ప్రతినిధులుగా వచ్చిన వారూ అనగా అత్యధికులు రష్యా నుండే పాల్గొన్నారు. అమెరికా నుండి తిరుగుడు మాత్రమే వుండగా అమెరికాలో కమ్యూనిస్టు కార్మిక ప్రతినిధిగా జాన్ రీడ్ తో సహా మరి ముగ్గురు వున్నారు. ఓటు హక్కు లేకుండా కొందరు ప్రతినిధులు అండగా ఇండియా నుండి ఎమ్.పి.బి.పి. ఆచార్య అందులో ఒకరు. ఈ సమావేశం వలన ప్రపంచంలో వివిధ ప్రాంతాల వారి అనుభవాలతో పంచుకోవటం రాయ్ కు బాగా తోడ్పడింది. మాస్కోలో తొలుత, తరవాత రష్యాలో కొన్ని ప్రాంతాలలో ప్రతినిధులను తిప్పి చూపెట్టారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకింపచేశారు. ఆ విధంగా సిద్ధాంతపరంగానూ, కార్యక్రమాల ఆచరణ చేయవలసిన పద్ధతులతోనూ ప్రతినిధులు తమ తమ దేశాలకు వెళ్ళిపోయారు. ఇండియా ప్రతినిధిగా వచ్చిన అవనీ ముఖర్జీ తిరిగి వెళ్ళకుండా అక్కడే స్థిరపడిపోయాడు. ఎమ్.ఎన్.రాయ్ దంపతులు మాత్రం క్రమేణా ఇండియాతో సంబంధాలు పెట్టుకోవడం ప్రారంభించారు. ఆనాటికి ఇంకా కమ్యూనిస్టు పార్టీ శాఖ ఇండియాలో ఏర్పడలేదు. ఆ సభల నాటికి ప్రముఖ నాయకులైన స్టాలిన్, ట్రాటస్కీ ఇంకా కమ్యూనిస్టు రాజ్యాన్ని కాపాడటానికి నిలదొక్కుకోవటానికి పోరాడుతూనే వున్నారు. అందువలన ట్రాటస్కీని రాయ్ ఇంకా కలుసుకోలేదు. సభను ఉద్దేశించి తన సందేశం మాత్రం పంపించారు.

వలస దేశాల గురించి లెనిన్ కు అంతగా అనుభవం లేనందున, ఆ దేశాల నుండి వచ్చిన ఎమ్.ఎన్.రాయ్ అభిప్రాయాలను అతడు స్వీకరించాడు. లెనిన్ ఉద్దేశ్యంలో వలస రాజ్యాలలోని జాతీయ పార్టీలు విప్లవాత్మక పాత్ర నిర్వహిస్తాయని తలపెట్టాడు. అక్కడే ఎమ్.ఎన్. రాయ్ విభేదించి స్వాతంత్రం కోసం పోరాడే జాతీయ పార్టీలు విప్లవ పాత్ర నిర్వహించలేవని స్పష్టంగా పేర్కొన్నాడు. ఈ విషయమై లెనిన్ పునరాలోచించి ఎమ్.ఎన్.రాయ్ అభిప్రాయాలను గౌరవించాడు. అనేక చర్చల అనంతరం, కొన్ని సవరణలు చేసి ఎమ్.ఎన్. రాయ్ ప్రతిపాదించిన ప్రాంతాన్ని తన సిద్ధాంతంతో పాటు ఆమోదించాలని లెనిన్ కోరాడు. దానిపై చర్చలు జరిపిన తరవాత లెనిన్ కోరినట్లే ఉభయుల తీర్మానాన్ని సభ ఆమోదించింది. అంతటితో ఎమ్.ఎన్.రాయ్ పట్ల సభ వారికే గాక కమ్యూనిస్టు పార్టీలకు బాగా గౌరవం పెరిగింది. ఆనాడు లెనిన్ కు ఎదురు చెప్పటం గానీ, సవరణలు సూచించటం గానీ సాహసంతో కూడిన పని. అలాంటి చర్యకు యువకుడుగా వున్న ఎమ్.ఎన్.రాయ్ పూనుకోవడంతో వలస దేశాల నుండి వచ్చిన కమ్యూనిస్టు ప్రతినిధులలో రాయ్ ను గురించి గౌరవం పెరిగింది. మార్క్సిస్టు సిద్ధాంతాలను కొత్తగా చదివి ఆకళింపు చేసుకున్న రాయ్ తన ధోరణిలో భాష్యం చెప్పటం విశేషం.

కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ సంఘాలు ఎన్ని వున్నాయో వాటన్నిటిలో కూడా రాయ్ ను సభ్యుడిగా చేర్చుకున్నారు. ప్రతి విషయంలోనూ అతని అభిప్రాయాలు సలహాలు తీసుకోవడం మొదలైంది. లెనిన్ తో అప్పుడప్పుడు రాయ్ కలవడం, చర్చించడం కూడా ఈ పరిణామాలకు తోడ్పడింది. అప్పటికింకా ఇండియాలో వున్న పార్టీలతో గానీ, వ్యక్తులతో గానీ, కొత్తగా రాయ్ సంబంధాలు పెట్టుకోలేదు. తెగిపోయిన సంబంధాలను పునరుద్ధరించటం కాక కొత్తగా సంబంధాలు పెంచుకోవాలని నిర్ణయించుకున్నారు. దానంతటికీ వ్యవధి అవసరం. రాయ్ ఇండియా వదిలిన తర్వాత జరిగిన పరిణామాలు దేశంలో వచ్చిన మార్పులు అంతగా తెలియడానికి ఆస్కారం లేదు. అతడు మెక్సికోలో లొంగిపోవటం ఈ విషయంలో అఖాతం ఏర్పడింది. మళ్ళీ ఇండియాతో సంబంధాలు పెట్టుకోవాలని నిర్ణయించాడు. దీనికి చాలా కృషి చేయవలసి వున్నది. రాయ్ దానిపై దృష్టి పెట్టాడు. అందుకు అతని భార్య ఎవిలిన్ చక్కగా తోడ్పడింది. రష్యాలో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ రాయ్ దంపతులకు పూర్తి సహాయ సహకారాలు అందించటానికి సిద్ధపడ్డాయి.



(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS